# దేవుడు ఒక్కడా లేక త్రిత్వమా?

**One God or a Trinity?**


ఇతర కరపత్రములకొరకు ఈ క్రింది చిరునామాకు వ్రాయండి:

**క్రిస్టడెల్ఫియన్స్**

జి.పి.ఒ. బాక్స్ - 159,హైదరాబాదు (ఆ.ప్ర.) 500 001, ఇండియా.

## దేవుడు ఒక్కడా లేక త్రిత్వమా?

**One God or a Trinity?**

ఎప్పుడైతే మనము దేవునియొక్క పరిశుద్ధ గ్రంథాన్ని తెరుస్తామో, అప్పుడు నిజమైన సత్యదేవుని గురించి మరియు నిజానికి యేసు ఎవరు అన్న విషయం గురించి తెలిసికొనుట ఎంత ప్రాముఖ్యమైన విషయమో చదవగలుగుతాం. అంతే కాకుండా ఈ రెండు విషయాలు తెలిసికొనియుండుట మనయొక్క విమోచనమునకు ప్రధానమైన ఆధారాలని యేసు స్వయంగా చెప్పియున్నాడు: అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసు క్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము (యోహాను 17:3).

## దేవుని గురించి పరిశుద్ధ గ్రంథము ఏమని బోధిస్తుంది?

**What does the Bible teach about God?**

పరిశుద్ధ గ్రంథము యొక్క మొదటి పుస్తకంనుంచి చిట్ట చివరి పుస్తకం వరకు దేవుడు ఒక్కడే అని, అతనికి ముందుకానీ, తరువాత కానీ ఏ దేవుడు లేడని బైబిలు బోధిస్తూవుంది. కొన్ని వేల సంవత్సరాల క్రితం ఐగుప్తు బానిసత్వంనుండి ఇశ్రాయేలీయులను బయుటికి నడిపించిన మోషేద్వారా దేవుడు ఈ విధంగా తెలియజేశాడు: ఇశ్రాయేలూ వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా, నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ శక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను. (ద్వితియోపదేశకాండము 6:4-6).

ఆ తరువాత ఇశ్రాయేలు యొక్క రాజైన దావీదు ఈ విధంగా వ్రాశాడు:- యెహోవా మేము మా చెవులతో వినునదంతయు నిజము, నీవంటి వాడెవడును లేడు, నీవు తప్ప మరి ఏ దేవుడును లేడు. (1దినవృ. 17:20). మరియు ప్రవక్తయైన యెషయా ద్వారా దేవుడు ఈ విధముగా మాట్లాడుచున్నాడు: మీరు తెలిసికొని నన్ను నమ్మి నేనే ఆయనని గ్రహించునట్లు మీరును నేను ఏర్పరచుకొనిన నా సేవకుడును నాకు సాక్షులు. నాకు ముందుగా ఏ దేవుడును నిర్మింపబడలేదు నా తరువాత ఏ దేవుడును ఉండడు. (యెషయా 43:10).

ఆకాశములకు సృష్టకర్తయగు యెహోవాయే దేవుడు; ఆయన భూమిని కలుగజేసి దాని సిద్ధపరచి స్థిరపరచెను. నిరాకారముగా నుండునట్లు ఆయన దాని సృజింపలేదు నివాసస్థలమగునట్లుగా దాని సృజించెను. ఆయన సెలవిచ్చునదేమనగా యెహోవాను నేనే మరి ఏ దేవుడును లేడు. (యెషయా 45:18). మనము క్రొత్త నిబంధనను చూసినట్లైతే కూడా దేవుడు ఒక్కడే అన్న విషయాన్నే మరల పునరావృతం చేస్తూఉంది. అపోస్తలుడైన పౌలు ఈ విధంగా సృష్టిపరుస్తున్నాడు.

ఆకాశమందైనను భూమిమీదనైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు ఆయన తండ్రి మరియు మనకు ప్రభువు ఒక్కడే, ఆయన యేసు క్రీస్తు, ఆయన ద్వారా సమస్తమును కలిగెను; మనము ఆయన ద్వారా కలిగినవారము. (1కొరింథీ. 8:6).

ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మమొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికిపైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు. (ఎఫెసీ. 4:5-6).

దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తు యేసను నరుడు. (1తిమోతి 2:5).

ఇంకను బైబిలు నందు సత్య వంతుడైన దేవుడు అద్వితీయుడని అనగా ఇద్దరు కానటువంటి, ఒకే దేవుడని, ఆయన సమీపమున వేరే దేవుళ్ళు ఎవ్వరులేరని తెలియచేసే వచనాలు ఎన్నో ఉన్నవి.

ఇంకా వివరముల కొరకు ఈ క్రింద తెలిపిన రెఫరెన్సుల పట్టికను చూడండి.

**దేవుడు ఒక్కడే:**

యోబు 31:15; జెకర్యా 14:9; మలాకీ 2:10; మత్తయి 19:17, 23:9; మార్కు 2:7; 10:18; 12:2932; లూకా 18:19; యోహాను 8:41; రోమా 3:30; 1కొరింథీ. 8:4,6; గలతీ 3:20; ఎఫెసీ 4:6; 1తిమోతి 2:5; యాకోబు 2:19, 4:12.

**సత్యవంతుడైన ప్రభువైన (యెహోవా) దేవుడు ఒక్కడే:**

నిర్గమ.కా. 8:10; 9:14; ద్వితి. 4:35-39; 7:9; 32:12-40; 1సమూ.

2:2; 2సమూ. 7:22; 22:32; 1రాజులు 8:23, 39, 60; 18:17-39; 2రాజులు 5:15; 19:15-19; 1దినవృ. 16:25-26; 2దినవృ. 6:14; 13:9; నెహెమ్యా 9:6; యోబు 9:8; కీర్తన. 18:31; 62:2, 5-6; 71:16, 19; 72:18, 73, 25; 83:18; 86:8-10; 89:6-11; 90:1-2; 96:4-5; 118:27; 136:4; 148:13; యెషయా 37:16-20, 40:18-25; 41:4; 43:10-13; 44:6-8, 24; 45:5-7, 14, 18, 21-22; 46:9; యిర్మీయా 3:11; 5:7; 10:6-16; 16:20; హోషేయ 13:4; యోవేలు 2:27; మార్కు 12:32; యోహాను 13:16; 14:28; 17:3; అపొ.కా. 19:26; రోమా 16:227; 1కొరింథీ. 8:4-6; 10:20; గలతీ. 4:8; 1తిమోతి 1:17; 2:5; 6:15-16; 1యోహాను 5:20; యూదా 25; ప్రకటన 15:4.

## సత్యవంతుడైన తండ్రియైన దేవుడు ఒక్కడే

ద్వితి.కా. 32:6; 2సమూ. 7:8-14; 1దినవృ. 17:11-14, 29:10; కీర్తన 2:7; 89:26-29; యెషయా 42:1; 61:1-2; 63:16; 64:8; యిర్మీయా 3:4, 19, 31:9; మలాకి 1:6, 2:10; మత్తయి 11:25, 24:36; మార్కు 10:18, 13:32; లూకా 10:21, 18:19; యోహాను 1:18, 5:43-44, 6:27, 45, 8:41-42ఇ 54, 14:28, 17:1-3, 20:17; అపొ.కా. 7:55-56; రోమా 1:7, 15:6; 1దినవృ. 1:3, 8:6, 11:3, 15:24; 2దినవృ. 1:2-3, 11:31; గలతీ 1:1-5; ఎఫెసీ 1:2-3, 17, 4:5-6, 5:20, 6:23; ఫిలిప్పి 1:2, 2:11, 4:20; కొలస్సి 1:2-3, 3:17; 1థెస్స. 1:1-3, 3:11, 13:2, 2థెస్స. 1:1-2, 2:16; 1తిమోతి 1:2; 2తిమోతి 1:2; తీతు 1:4; ఫిలేమోను 3; హెబ్రీ 12:7; యాకోబు 1:27, 3:9, 1పేతురు 1:2-3; 2పేతురు 1:17; 2యోహాను 3,9; యూదా 1; ప్రకటన 1:6.

ప్రభువైన దేవుడు (తండ్రి) సర్వశక్తిమంతుడు మరియు అత్యున్నతమైన వాడు:-

ఆది.కా. 18:25; నిర్గమ.కా. 20:3-5, 22:20; ద్వితి.కా. 10:17; యెహోషువ 3:11, 13, 22:22; 1సమూ. 7:3-4; 1రాజులు 18:17-39; 1దినవృ. 29:11; కీర్తన 47:2,7, 83:18, 97:9, 110:1, 136:1-26; యెషయా 2:11, 17, 26:13-14, 44:24; దానియేలు 2:47, 3:29, 11:36; జెకర్యా 6:5, మత్తయి 4:10, 24:36, మార్కు 5:7; లూకా 4:8, 8:28, యోహాను 5:44; అపొ.కా. 7:48, 16:17; రోమా 16:27; 1కొరింథీ. 3:23, 11:3, 15:24-28, యోహాను 5:44; అపొ.కా. 7:48, 16:17; రోమా 16:27; 1కొరింథీ 3:23, 11:3, 15:24-28; 2కొరింథీ. 6:18; ఎఫెసీ 3:14, 4:6; 1తిమోతి 1:17, 6:14-16; హెబ్రీ7:1; యూదా 25; ప్రకటన 1:8, 4:8, 11:17, 15:3-4, 16:7, 14, 19:6, 15, 21:22.

యేసుని గురించి పరిశుద్ధ గ్రంథము ఏమని బోధిస్తుంది?

**What does the Bible teach about Jesus?**

యేసు సర్వలోక పాపపరిహారము నిమిత్తము కన్యకయైన మరియ గర్భమున జన్మించిన దేవునియొక్క ఏకైక కుమారుడని బైబిలు తెలియజేస్తుంది. అ

దేవుడు, తన యొక్క పరిశుద్ధాత్మ శక్తిచేత మరియను గర్భముధరింపజేసెను. మరియ గర్భము ధరించి, కుమారుని కని అతనికి యేసు అను పేరు పెట్టినది.

ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరుపెట్టుదువు; ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును; ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయనకిచ్చును, ఆయన యాకోబు వంశస్థులను యుగయుగములు ఏలును; ఆయన రాజ్యము అంతములేనిదై యుండునని ఆమెతో చెప్పెను. అందుకు మరియ – నేను పురుషుని ఎరుగనిదానినే; యిదేలాగు జరుగునని దూతతో అనగా దూత పరిశుద్ధాత్మ నీమీదికి వచ్చును; సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును. (లూకా 1:31-35).

అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను; ఆయన స్త్రీయందు పుట్టి మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను. (గలతీ. 4:4-5).

అందువలన యేసు క్రీస్తు దేవునికిని కుమారుడైయున్నాడు. మరియు

మనుష్యకుమారునిగా పిలువబడియున్నాడు. (శరీరమునుబట్టి). (రోమా 1:2-7).

## దేవుని కుమారుడు

**Son of God**

ఎందుకనగా యేసు లేఖనములనుద్వారా దేవుని కుమారునిగా నిరూపించబడినాడు, అంతేకాకుండా, నిజమైన తండ్రి – కుమారుల సంబంధాన్ని దేవునితో కలిగియున్నాడు.

శరీరధారియైయున్న దినములలో మహా రోధముతోను కన్నీళ్లతోను, తన్ను మరణమునుండి రక్షింపగలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి, భయభక్తులుకలిగియున్నందున ఆయన అంగీకరింపబడెను. తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను. (హెబ్రీ 5:7-8).

ఆయన కుమారుడైయుండియు ఆయన తరచుగా తండ్రికి ప్రార్థించుటద్వారా విధేయత నేర్చుకొనెను.

ఆదినములయందు ఆయన ప్రార్థన చేయుటకు కొండకు వెళ్ళి, దేవుని ప్రార్థించుటయందు రాత్రిగడిపెను. (లుకా 6:12).

## మనుష్య కుమారుడు

**Son of Man**

ఆయన ఒక మనుష్య కుమారునిగా భౌతికమైన లక్షణాలను మరియు పాపమునకు ప్రేరేపింపబడు గుణములను వారసత్వముగా కలిగియున్నాడు: కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణముయొక్క బలము గలవానిని, అనగా అపవాదిని మరణముద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణభయముచేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకును, ఆయన కూడా రక్తమాంసములలో పాలివాడాయెను. (హెబ్రీ. 2:14).

శరీరమును అనుసరింపక ఆత్మననుసరించియే నడుచుకొను మనయందు ధర్మశాస్త్ర సంబంధమైన నీతి విధి నెరవేర్చబడవలెనని పాప పరిహారము నిమిత్తము దేవుడు తన సొంత కుమారుని పాప శరీరాకారములో పంపి, ఆయన శరీరమందు పాపమునకు శిక్షవిధించెను. (రోమా 8:3).

ఇంకా సంపూర్ణమైన రెఫరెన్సుల కొరకు ఈ క్రింద తెలిపిన వచనాలను చూడుము:

**యేసు తన జీవితాన్ని పుట్టుకతో ప్రారంభించుట:**

**Jesus began his life at birth:**

ఆది.కా. 3:15, 13:15; 17:8; 22:18; ద్వితి.కా. 9:6,7; 18:15-19; 2సమూ. 7:11-14; 1దినవృ. 17:11-14; కీర్తన 89:27; 139:15-16; యెషయా 7:14; 49:1-5; యిర్మీయా 1:5; 30:21; మీకా 5:2-5; మత్తయి 1:20-24; 2:1-6; 13:35; 25:34; లూకా 1:30-35(1:13-17వరకు చూడుము), 2:40, 52; (1:80 చూడుము, 11:50; యోహాను 7:42; 8:56; 12:41; 17:5, 24; అపొ.కా. 2:22-24; 15:18; రోమా 4:17; 8:28-30; 9:23; 11:2; 1కొరింథీ 2:7; గలతీ 1:15; 3:16; 4:4; ఎఫెసీ 1:3-5; 2థెస్స. 2:13; 2తిమోతి 1:9-10; తీతు 1:2-3; 1పేతురు 1:1-2, 11, 19-21; ప్రకటన 13:8; 17:8.

**యేసు దేవుని యొక్కయు, మనుష్యుని యొక్కయు కుమారునిగా వుండుట:**

**Jesus as Son of God and Son of Man:**

సంఖ్యా.కా. 23:9; ద్వితి.కా. 18:15-19; 1సమూ. 15:29; యోబు 9:32; 33:12; కీర్తన 80:17; యెషయా 47:3; 55:8-9; యిర్మీయా 30:12; జెకర్యా 6:12; 13:7; మలాకి 3:6; మత్తయి 24:30-44; మార్కు 13:26; లూకా 21:27,36; యోహాను 3:2; 8:40; 19:5; అపొ.కా. 2:22; 7:56; 13:38; 17:31; రోమా 5:15; 1కొరింథీ. 15:21, 47; ఎఫెసీ 2:15; 4:13; 1తిమోతి 2:5; ప్రకటన 1:13; 4:14.

## దేవుడును యేసు క్రీస్తుయును ఒక్కటేనా?

**Are God and Jesus the same?**

మనము ఇంతవరకు కూడా దేవుడు ఒక్కడే అని యేసు ఆయన కుమారుడని చూశాము. అయితే దేవుడు మరియు యేసు ఒకే పదార్థము కలిగినటువంటి వారిగా స్వ

జించబడుట సాధ్యమేనా? లేక ఇద్దరు కూడా సమానస్వరూపము కలిగివుండి – నిత్యము జీవించగలవారేనా?

క్రిందసూచించిన పట్టికలు దేవునికి మరియు యేసుకు మధ్యఉన్న తేడాలను, మనకోసం పరిశుద్ధ గ్రంథములో వ్రాయడిఉన్న కొన్ని వచనాలద్వారా ఎత్తి చపిస్తున్నవి.

## దేవుడు శోధింపబడనేరడు
**God cannot be tempted**

దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడు; ఆయన ఎవనిని శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడుచున్నానని అనకూడదు. (యాకోబు 1:13).

## దేవుడు మనుష్యులకు కనిపించడు
**God cannot be seen**

సమీపింపరాని తేజస్సులో ఆయన మాత్రవే వసించుచు అమరత్వము గలవాడైయున్నాడు. మనుష్యులలో ఎవడును ఆయనను చూడలేదు ఎవడును చూడనేరడు. (1తిమోతి. 6:16).

## యేసు శోధింపబడెను
**Jesus was tempted**

తాను శోధింపబడి శ్రమపొందెను గనుక శోధింపబడు వారికిని సహాయము చేయగలవాడైయున్నాడు. (హెబ్రీ. 2:18).

ఆకాశవుండలవుుగుండా వెళ్ళిన దేవుని కుమారుడైన యేసు అను ప్రధానయాజకుడు మనకు పన్నాడు గనుక మనము ఒప్పుకొనినదానిని గట్టిగా చేపట్టుదము మన ప్రధానయాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేని వాడుకాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను. (హెబ్రీ. 4:14-15)

## యేసు అందరికి కనిపించెను
**Jesus was seen**

యేసు మృతులలోనుండి లేచిన తరువాత శిష్యులకు ప్రత్యక్షమైనదిది మూడవసారి. (యోహాను 21:14).

## దేవుడు సమస్తమును ఎరిగియున్నాడు
**God knows everything**

యెహోవా సెలవిచ్చిన మాట ఏమనగా – నాకు కనబడకుండ రహస్య స్థలములలో దాగగలవాడెవడైన కలడా? నేను భూమ్యాకాశముల యందంతట నన్ను వాడను కానా? యిదే యెహోవా వాక్కు (యిర్మీయా 23:24).

## దేవుడు మరణించడు
**God cannot die**

ఇదిగో నేను నేనే దేవుడను నేను తప్ప వేరొక దేవుడు లేడు మృతినొందించు వాడను బ్రతికించువాడను నెనే గాయపరచు వాడను స్వస్థపరచువాడను నేనే... నేను ఆకాశము తట్టు నా హస్తమెత్తి నా శాశ్వత జీవముతోడని ప్రమాణము చేయుచున్నాను (ద్వితి. కా. 32:39-42)

తాను మాత్రమే అమరత్వము గలవాడైయున్నాడు (1తిమోతి 6:16).

## యేసు నేర్చుకొనెను
**Jesus learnt**

యేసు జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్థిల్లుచుండెను. (లూకా 2:52).

ఆయన కుమారుడైయుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను. (హెబ్రీ. 5:8).

ఆ దినమునుగూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి తప్ప ఏ మనుష్యుడైనను పరలోకమందలి దూతలైనను, కుమారుడైనను ఎరుగరు. (మార్కు 13:32).

### యేసు మరణించెను
**Son of Man**

నాకయ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా, లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధిచేయబడెను. (1కొరింథీ. 15:3).

నేను మొదటివాడను కడపటి వాడను జీవించువాడను; మృతుడనైతిని గాని ఇదిగో యుగ యుగములు సజీవుడనైయున్నాను (ప్రకటన 1::118).

దేవుడు ఎవ్వరి ఆధీనములో ఉండువాడు కాడు

యెహోవాను నేనే; ఇదే నా నామము మరి ఎవనికిని నా మహిమను నేనిచ్చువాడను కాను నాకు రావలసిన స్తోత్రమును విగ్రహములకు చెందనియ్యను (యెషయా 42:8).

### దేవుడు నిత్యుడు
**God is everlasting**

సకల యుగములలో రాజైయుండి అక్షయుడను అదృశ్యుడునగు అద్వితీయ దేవునికి ఘనతయు మహిమయు యుగయుగములు కలుగును గాక (1తిమోతి 1:17).

### యేసు దేవుని అధికారము క్రింద ఉండెను
**Jesus is subject to God**

తండ్రి నాకంటే గొప్పవాడు (యోహాను 14:28).

ప్రతి పురుషునికి శిరస్సు క్రీస్తు అనియు, స్త్రీకి శిరస్సు పురుషుడనియు, క్రీస్తునకు శిరస్సు దేవుడనియు మీరు తెలిసికొనవలెనని కోరుచున్నాను. (1కొరింథీ. 11:3).

మరియు సమస్తమును ఆయనకు లోపరచబడినప్పుడు దేవుడు సర్వములో సర్వమగు నిమిత్తము కుమారుడు తనకు సమస్తమును లోపరచిన దేవునికి తానే లోబడును (1కొరింథీ. 15:28).

### యేసు సృష్టింపబడెను
**Jesus was created**

అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను, ఆయన స్త్రీయందు పుట్టి మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్న వారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను. (గలతీ. 4:4).

... నీవు నా కుమారుడవు, నేను నేడు నిన్ను కనియున్నాను (హెబ్రీ. 1:5).

### దేవుడు సర్వశక్తివంతుడు
**God is all powerful**

నేను యెహోవాను, సర్వశరీరులకు దేవుడను, నాకు అసాధ్యమైనదేదైన నుండునా? (యిర్మీయా 32:27).

ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడగు సృష్టికర్తయైన యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు రాగలవాటిని గూర్చి నన్నడుగుదురా?

నా కుమారులను గూర్చియు నా హస్తకార్యములను గూర్చియు నాకే ఆజ్ఞాపింతురా?

భూమిని కలుగజేసినవాడను నేనే దాని మీదనున్న నరులను నేనే సృజించితిని నా చేతులు ఆకాశములను విశాలపరచెను వాటి సర్వసమూహమునకు నేను ఆజ్ఞఇచ్చితిని (యెషయా 45:11-12).

### యేసు సర్వశక్తివంతుడు కాడు
**Jesus is not all powerful**

కాబట్టి యేసు వారికి ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను - తండ్రి ఏది చేయుట కుమారుడు చూచునో అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు; ఆయన వేటిని చేయునో, వాటినే కుమారుడును ఆలాగే చేయును. తండ్రి కుమారుని ప్రేమించుచు, తాను చేయువాటినెల్లను ఆయనకు అగపరచుచున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. (యోహాను 5:19-20).

శరీర ధారియైయున్న దినములలో మనోరోదనముతోను కన్నీళ్లతోను, తన్ను మరణమునుండి రక్షింపగలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి, భయభక్తులు కలిగియున్నందున ఆయన అంగీకరింపబడెను. ఆయన కుమారుడై యుండియు తాను పొందిన శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను. (హెబ్రీ. 5:7-8).

## దేవుడు పరిపూర్ణుడు
**God is perfect**

మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు (మత్తయి 5:48).

## దేవుడు మార్పు చెందని వాడు
**God does not change**

యెహోవానైన నేను మార్పులేని వాడను గనుక యాకోబు సంతతివారైన మీరు లయముకాలేదు. (మలాకీ 3:6).

## యేసు పరిపూర్ణునిగా చేయబడెను
**Jesus had to be made perfect**

మరియు ఆయన సంపూర్ణ సిద్ధి పొందిన వాడై మెల్కీసెదెకు యొక్క క్రమములో చేరిన ప్రధానయాజకుడని దేవునిచేత పిలువబడి, తనకు విధేయులైన వారందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను (హెబ్రీ. 5:7-8).

## యేసు మార్పు చెందెను
**Jesus did change**

నీకు దేవదూతలకంటే వానిని కొంచెము తక్కువ వానిగా చేసితివి మహిమా ప్రభావములతో వానికి కిరీటము ధరింపజేసితివి (హెబ్రీ. 2:7).

## దేవునికి వేరొక దేవుడు లేడు
**God has no god**

ఇశ్రాయేలీయుల రాజైన యెహోవా వారి విమోచకుడైన సైన్యములకు అధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు నేను మొదటి వాడను కడపటి వాడను నేను తప్ప ఏ దేవుడును లేడు... నేను తప్ప ఆశ్రయ దుర్గమేదియు లేదు. ఉన్నట్టు నేనెరుగను. అందుకు యేసు – నేను సత్పురుషుడనని ఏల చెప్పుచున్నావు? దేవుడొక్కడే తప్ప మరి ఎవడును సత్పురుషుడు కాడు. లూకా 18:19).

## దేవుడు మనుష్యుడు కాడు
**God is not a man**

దేవుడు అబద్ధమాడుటకు ఆయన మానవుడు కాడు పశ్చాత్తాపపడుటకు ఆయన నరపుత్రుడు కాడు ఆయన చెప్పి చేయకుండునా? ఆయన మాట యిచ్చి స్థాపింపకుండునా?

## యేసుకు దేవుడు కలడు
**Jesus has a God**

యేసు మాతో నేను ఇంకను తండ్రి యొద్దకు ఎక్కిపోలేదు గనుక నన్ను ముట్టుకొనవద్దు; అయితే నా సహోదరుల యొద్దకు వెళ్లి – నా తండ్రియు మీ తండ్రియు, నా దేవుడును మీ దేవుడునైన వాని యొద్దకు ఎక్కిపోవుచున్నానని వారితో చెప్పుమనెను. (యోహాను 20:17).

## యేసు మనుష్యుడై యున్నాడు:
**Jesus is a man**

ఇశ్రాయేలు వారలారా, ఈ మాటలు వినుడి. దేవుడు నజరేయుడగు యేసు చేత అద్భుతములను మహాత్కార్యములను సూచక క్రియలను మీ మధ్యను చేయించి, ఆయనను తనవలన మెప్పుపొందినవానిగా మీకు కనబడరచెను; ఇది మీరే ఎరుగుదురు. (అపొ.కా. 2:22).

దేవుడు ఒక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తు

యేసను నరుడు. (1తిమోతి. 2:5).

పైన తెలిపిన తేడాలన్నియు కూడా దేవుడు, మరియు యేసు పూర్తిగా అసాధారణమైనటువమటి వ్యక్తిత్వము కలిగిన వేరు వేరు వ్యక్తులు అని తెలియజేస్తున్నాయి.

## త్రిత్వము
**The Trinity**

ఇంతవరకు ఈ కరపత్రములో తెలియచేసిన దంతయు కూడా బైబిలు వచనాల ఆధారంగా చెప్పడం జరిగింది, కేవలం బైబిలు ఆధారంగా మాత్రమే. ఏది ఏమైనను త్రిత్వము గురించి సంభాషించడం, అంగీకరించడానికి అంత సాధ్యమైన విషయం కాదు, ఎందుకనగా ఈ త్రిత్వ సిద్ధాంతము బైబిలు యొక్క అంతరార్థం కాదు కానీ బాహ్యంగా సృష్టింపబడినది.

అయితే మనం గమనించవలసిన విషయం ఏమనగా, ఈ త్రిత్వము అన్న పదముకానీ, లెక దీనికి సంబంధించిన విషయాలు అనగా కుమారుడైన దేవుడు లేక పరిశుద్ధాత్మ దేవుడు అనువాటిని గాని బైబిలునందు ఎప్పుడైన ఎక్కడైనా వ్రాయబడినవా? లేదు.

మతసంబంధ చరిత్రకారులు మరియు వ్యాఖ్యానాలు చేసెడివారు, ఎవరైతే ఈ త్రిత్వ సిద్ధాంతమందు నమ్మిక కలిగివున్నారో, వారు కూడా ఈ సిద్ధాంతము పాత నిబంధన గ్రంథము ఎంత మాత్రము బోధించుట లేదని అంగీకరించారు:

దైవత్వముయొక్క తత్వవేత్తలు మరియు భవిష్యత్కాలమునుగూర్చి బోధించేవారు ఈ త్రిత్వసిద్ధాంతము హెబ్రీ బైబిలు నందు ఎంత మాత్రము కూడా లేదని నేడు అంగీకరించేయున్నారు. (మెరైనియా, ఎడిటర్, మతతత్వ ఎన్‌సైక్లోపీడియా, త్రిత్వము, న్యూయార్క్; 1987; 15:54, Micea, E, editor. The encyclopedia of Religion. Trinity. New York; 1987; 15:54)

అయితే ఈ త్రిత్వము గురించి మనము క్రొత్త నిబంధనలో చూడగలమా? పై తెలిపిన సంచికలో కూడా ఈ విధంగా వ్రాయబడివుంది.

మతతత్వవేత్తలు మరియు భవిష్యత్కాలమును గూర్చిన జ్ఞానులు, క్రొత్త నిబంధనలో కూడా ఏమాత్రము త్రిత్వ సిద్ధాంతమునుగూర్చి ప్రస్తావనలు లేవని అంగీకరించిరి.

ఈ త్రిత్వ సిద్ధాంత మనునది, పాత మరియు క్రొత్త నిబంధనల బైబిలు గ్రంథము పూర్తిగా వ్రాయబడిన తరువాత, క్రమ క్రమేణా అభివృద్ధిచెందిన సిద్దాంతము మాత్రమే అని బాగా తెలిసికూడా ఈ త్రిత్వసిద్దాంతమందు నమ్మిక కలిగి ఉన్నటువంటివారు దీనిని తిరస్కరించడంలేదు ఎందుకనగా క్రొత్తగా కాథలిక్ ఎన్‌సైక్లోపిడియా నందు వ్రాయబడిన ఈ క్రింది తెలిపిన సందేశమును వారు పరగణలోనికి తీసుకొనియున్నారు.

ఒక్క దేవుడు ముగ్గురు వ్యక్తులు అన్నటువంటి సిద్ధాంతము సర్వసాధారణమైన రీతిగా చెప్పబడెను. క్రైస్తవ జీవితములో కాని, విశ్వాసములో కానీ ఇది పలుకుబడి కలిగి లేదు. ఇది క్రైస్తవ జీవితము మరియు క్రైస్తవ విశ్వాస సంబంధమైన నియమావళిలోనికి అవగాహన చేసికొనబడలేదు అంతే కాకుండా 4వ శతాబ్దము అంతము వరకు కూడా ఇది ప్రజల గ్రహింపులో లేదు, అయితే ప్రధానంగా ఈ సూత్రము మొట్టమొదట త్రిత్వము – మతాధిపతి (మతాచార్యునిచే, లేక సంస్థలచే ప్రశ్నలు వేయకుండా అనుసరించాలి అన్న ఉద్దేశ్యంతో ప్రవచింపబడిన బోధనలు) అను శీర్షికకు లేక పేరుకు సంబంధించినది. అది ఈ విధంగా వుంది. (క్రొత్త ఎన్‌సైక్లోపిడియా. న్యూయార్క్, గిల్డ పబ్లిషర్స్; 1967-1974. త్రిత్వము 14:299; New Catholic Encyclopedia. New York: Guild Publishers; 1967-1974. Trinity; 14:299)

దేవుని పరిశుద్ధ గ్రంథమందు ఎంతమాత్రము లేనటువంటి ఈ త్రిత్వ సిద్ధాంతము చర్చ్ (church) బోధనలలో అంతగా ఎలా వ్యాప్తిచెందింది? పైన తెలిపినట్లుగా మత ప్రవక్తల (Apostolic Fathers) భావనలు ఈ సిద్ధాంతమునకు ఒక ఆకారాన్ని కలిగించలేనప్పుడు దీనికి సంబంధించిన ప్రణాళికలు ఎక్కడినుండి ఉద్భవించాయి?

## త్రిత్వ సిద్ధాంతము ఎక్కడి నుంచి ఉద్భవించింది?
**Where did the doctrine of the Trinity come from?**

ఈ సిద్ధాంతము అనగా త్రిత్వములలోని దేవుళ్లు అనునది పూర్వకాలమందున్న క్రైస్తవేతర మతాలనుంచి ఉద్భవించినది. అనాటి మెసపొటోమియా (Mesapotamia) దేశంలో

ఉన్న ఒక సిద్ధాంతములోని త్రిత్వము, అను (Anu - ఆకాశమునకు దేవుడు); ఎన్లిల్ (Enlil - భూమియొక్క దేవుడు) మరియు ఏయ (నీళ్ళ యొక్క దేవుడు) అనియు, అదేవిధంగా పూర్వమందున్న బబులోను (Babylon) త్రిత్వము ప్రకారము ముగ్గురు దేవుళ్ళను ఈ విధంగా తయారుచేశారు. నిమ్రోదు (Nimrod), సెమిరామస్ (Semiramas) మరియు తమ్మూజు (**Tammuz**) త్రిత్వములోని దేవుళ్ల సమూహము ఈజిప్టులో (Egypt) కూడా సర్వసాధారణమైన విషయమే, మరియు క్రీస్తుకు పూర్వం కొన్ని శతాబ్దాలకు పూర్వమందున్న గ్రీకు రోమాలో కూడా ఇవి అవలంభనలో ఉండేవి.

త్రిత్వమునకు సంబంధించిన భావాలు అపొస్తలులు (Apostles). మరణించిన తరువాత క్రైస్తవ్యంలో కూడా ఆచరణలో పెట్టటం ప్రారంభమైంది, సీగ్‌ఫ్రెడ్ మోరెన్ అనునతను ఆయన వ్రాసిన ఈజిప్టుల మతము (Egyptian Religion) అను పుస్తకంలోని ప్రచురణ ఈ విధంగా వుంది. ముగ్గురు దేవుళ్లు ఒకరితో ఒకరు సమానత్వం కలిగివుండి, ఒక్కడే అను త్రిత్వము, యొక్క సిద్ధాంతము ఈజిప్టు ప్రజలు (ఐగుప్తీయులూ) తమకు తముగా కలిగియున్న దృఢమైన భావమైయున్నది. ఈ మార్గంలో ఈజిప్టు ప్రజలు (ఐగుప్తీయులు) వారి యొక్క మతసంబందమైన ఆత్మీయ వత్తిడితో కలిగిఉన్న భావమే క్రైస్తవ తత్వాలతో సరాసరి ముడిని వేయడానికి చూస్తోంది. మోరెన్, ఈజిప్టు మతము.

కార్‌నెల్: యూనివర్సిటీ ప్రెస్: 1973: 254-257 (Morenz, S. Egyptian Religion. Cornell: University Press; 1973: 254-257).

ఇక్కడ ఇంకా ఎంతో ఆసక్తిని కలిగించే విషయం ఏంటంటే, ఈజిప్టులో చర్చి యొక్క పెద్దలు ఈ త్రిత్వము అను అంశం మీద చర్చించడమే, ఎందుచేతనంటే ఎడ్వర్డ్ గిబ్బోను (Edward Gibbon's) వ్రాసినటువంటి క్రైస్తవ్యంయొక్క చరిత్ర (History of Christianity) అను పుస్తకంలోని విషయ పీఠిక (Preface) ఈ క్రిందివిధంగా వుంది ఇక్కడ వారియొక్క చర్చలలో ఈజిప్టు యొక్క మత ప్రభావాన్ని చదువగలము:

క్రైస్తవ్యం అనునది, అన్యమత తవ్వాలను జయించగలిగితే, అప్పుడు అన్యమత తత్వాల వలన క్రైస్తవ్యం చెడిపోయిన దానితో సమానం, అన్నది నిజం.. దేవుడు ఉన్నాడు అను గట్టి నమ్మకం కలిగిఉండి మత ప్రవక్తల బోధనలయందు విశ్వాసము తనటువంటి, మొదటి శతాబ్దపు క్రైస్తవుపౌలష్ఠి, ఒక మత పీఠాధిపతి కల్పించిన త్రిత్వ సిద్ధాంతమువెప్పు చర్చ్ ఆఫ్ రోమ్ (Church of Rome) చేత మార్చబడినారు. మీరు, ఈజిప్టుచేత, మరియు ప్లాటో చేత సృష్టించబడిన ఎన్నో క్రైస్తవేతర సిద్ధాంతములను విశ్వాసమునకు ప్రధాన అధారాలుగా విలువైనదిగా చేపట్టడం జరిగింది. గిబ్బోను క్రైస్తవ్యం యొక్క చరిత్ర పునర్‌ప్రచురణ ఆర్నో ప్రెస్ 1972 (E. Gibbon. History of Christianity Republished by Arno Press 1972).

క్రైస్తవ్యం మీద ఎంతో శక్తి వంతమైన ప్రభావాన్ని చూపిస్తున్నటువంటి క్రైస్తవేరత తత్వాలన్నింటిని కూడా మత నిఘంటువులు కూడా ఏకీబవిస్తున్నవి.

త్రిత్వమననది అన్యమతముల ఆలోచనలను అనుసరించుట ద్వారా వచ్చిన చెడుగు మరియు అది క్రైస్తవ విశ్వాసముపైన దాడిచేయుచున్నది (A Dictonary of Religious knowledge Lyman Abbott; 1875. Section of 'Trinity' p.944).

ఈ దినములలో కూడా పురాతాన త్రిత్వసిద్ధాంతాల ద్వారా ఆరాధించువారును కలరు. నేటికిని ఐగుప్తులో ఓసిరిస్, ఐసిస మరియు ఓరస్ అను త్రిత్వమును ముగ్గురు దేవతలను ఆరాధించుచున్నారు. అలాగే హిందూ దేశంలో కూడా బ్రహ్మ, శివ మరియు విష్ణు అను త్రిత్వమును ఆరాధిస్తున్నారు. ఈజిప్టులో ఇప్పటికి కూడా ఈ త్రిత్వ సిద్ధాంత ఆరాదనలే జరుగుతూ ఉన్నవి.

అంతే కాకుండా గ్రీకు తత్వవేత్త అయిన ప్లాటో యొక్క బోధనలు, క్రైస్తవ్యంలోనికి త్రిత్వ సిద్ధాంతము దిగుటకుకారణమాయెను. ప్లాటో (Plato) యొక్క తత్వాల ప్రకారము ఆయన బోధనలలోని త్రిత్వము యొక్క కేంద్రం ఈ విధంగా ఉంది. తెలియని తండ్రి (Unknown Father), వాక్యము (The Logos) మరియు ప్రపంచ జీవము (World Soul) (ఆత్మ).

పైతెలిపిన వాక్యాలు, త్రిత్వ సిద్ధాంతం బాగా వ్యాప్తిచెందుతున్న కాలంలో ఆనాటి ప్రజల మీద ఈ సిద్ధాంతాన్ని నమ్మడానికి ఎంతో బలంగా ప్రభావితం చేశాయి: తనకు తాను వాక్యము (Logos) లకనుకరణ లేక బదులుగా ఉన్నవని ప్లాటోకు అనుమానమేమైనా ఉండేదేమో, ఎందుకనగా దేవుడు; (త్రిత్వము కదా)

దేవుని యొక్క గుణములేక లక్షణము అతనిలో కనిపిస్తూ ఉన్నది... ప్లాటో సిద్ధాంతం క్రమ క్రమేణా మేధావి వర్గాల వారి ధ్యాసనంతా, దానిమీదే (ప్లాటో తత్వం) ఉండేలా ప్రభావితం చేశాయి... మతేతర సిద్ధాంతాలనే, తిరిగి క్రొత్తగా ప్రారంభించేలా చేశాయి. ఒక గొప్ప మర్మం వెప్పుకు త్రోవచూపించేవిగా గుర్తించేలా చేశాయి. (D. Millman. History of Christianity, vol. 2 p.355)

గ్రీకు తత్వాలు, మరియు ప్లాటో యొక్క త్రిత్వ సిద్దాంతాలు, మేధావి వర్గాలలో ఎంతో ఖ్యాచుర్యం పొందాయి. అంతేకాకుండా విధ్యాధికులు, బాగా పేరుపొందిన చర్చి పెద్దలు వాటిని అంగీకరించడానికి ఆమోదం తెలిపారు. వీరు క్రైస్తవ్యంలోనికి ఈ త్రిత్వమును మార్పిడి చేసుకొనిరి.

క్రింద ఉదహరించిన వాక్యాలు ఎంతో సూక్ష్మంగాను లేక అవగాహనకు క్లిష్టమైనవిగా ఎత్తి చూపిస్తాయి. అయితే ఈ త్రిత్వము ఆ్యప్తిలోనికి వచ్చినప్పుడు క్రైస్తవ్యం మీద గ్రీకు తత్వాలు ఎంతో సమర్థవంతంగా ప్రభావితం చేశాయి.

ప్లాటో సిద్ధాంతాలన్నియు, అలెక్సెంద్రియ అనునతను దగ్గర నేర్చుకొని ఆయన తత్వాల మీద ఆధారపడివున్నటువంటివి. ఈ అలెక్సెంద్రియ అనునతడు క్రైస్తవులను సమకూర్చి, వారి పేర్లు వారియొక్క వేషధారణ మరియు, తత్వవేత్తలు యొక్క శ్రేణి (Rank of Philosophers)ని గుర్తించుకోవలెనని చెప్పియున్నాడు. మరీ ముఖ్యంగా ఈ రెండవ శతాబ్దంలో క్రైస్తవులు స్కూల్లకు (Schools of the Christians) అలెక్సెంద్రియ అధ్యర్యంలో అద్యక్షత వహించిన, అథేనగోరాస్ మరియు పింటాయినస్ (Pantaenus) సెల్మన్స్ అలెక్సెంద్రియ (Celemens Alexadria) అనునటువంటి వారు పై సిద్ధాంతాలన్నిటిని అంగీకరించారు, పై తెలిపిన మనుష్యులు ఈ త్రిత్వము నలుమూలల చెదిరివున్న వివిధ తెగలకు చెందిన తత్వవేత్తలందరీ మీద మంచి ప్రభావమును చూపించే దేవునియొక్క బహుమానమైయున్నదని ఎంతో దృఢనిశ్చయంతో చెప్పారు. అందువలన మంచి జ్ఞానము కలిగివున్నటువంటి వారికి, మరీ ముఖ్యంగా క్రైస్తవ ఉపాధ్యాలకు, వివిధ ప్రాంతములో ఉన్నటువంటి మంచి వివేకముగల తత్వవేత్తలనందరిని సమకూర్చి మత రక్షణ కొరకు ఉపయోగించుకొనవలసిన బాధ్యత ఎంతో ఉంది అని చెప్పియున్నారు. (J. Mosheim, An Eccleisastical History. Charlestown; 1694-1755: 1:152)

వివిధ మతముల త్రిత్వసిద్ధాంతాలను ప్లాటో సిద్ధాంతమును కూడా కలిపి క్రింది చిత్రాలద్వారా సూచిస్తున్నాము.

ప్రచీన మొసపెటేమియా     ప్రాచీన బబులోను     ఈజిప్టు
అను ఎన్లిల్ ఏయ     నిమ్రోదు సెమిరామస్ తమ్మూజు     ఒసిరిస్ ఐసిస్ హోరస్

హిందూ మతము     ప్లాతో సిద్ధాంతము     క్రైస్తవ త్రిత్వము
బ్రహ్మ శివ విష్ణు     తెలియని తండ్రి వాక్యము ప్రపంచ జీవము     తండ్రియైన దేవుడు కుమారుడన దేవుడు పరిశుద్ధాత్మ దేవుడు

## త్రిత్వము యొక్క చరిత్ర
**History of the Trinity**

మతేతర మరియు గ్రీకు తత్వశాస్త్రాలయొక్క ప్రభావం క్రైస్తవం క్రైస్తవ సంఘు (Christianity Church) విభజింపబడులాగున చర్చలకు కారణమైంది. ఆ కాలమందున్న రోమా చక్రవర్తి కాన్స్టన్టైన్ (Constantine) అనునతను ఈ సమస్యను పరిష్కరించడానికి సంఘునాయకులు (Church leaders) ఒక ప్రత్యేక సమావేశమునకు ఆహ్వానించాడు. ఈ కాన్స్టన్టైన్ అనునతను క్రైస్తవ సిద్ధాంతాలకు సంబంధించిన వాడు కానప్పటికి, ఈ మత సంబంధమైన విభజనలు ఆయన సామ్రాజ్యము మీద ప్రభావాన్ని చూపిస్తాయన్న హెచ్చరిక పొందినవాడై ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. క్రీస్తు తరువాత 325వ సంవత్సరంలో ఆయన ఆజ్ఞానుసారంగా జరిగిన ఈ సమావేశం, నైసేయిమా సమావేశం (Council of Nicaea) అని పిలువబడింది ఆయన క్రైస్తవ్యానికి సంబంధించిన వాడు కానప్పటికి ఈ సభకు అధ్యక్షత వహించి, చర్చలు జయప్రదమగులాగున ఎంతో చురుకుగా వ్యవహరించాడు. ఈ సమావేశ చర్చల అనంతరం క్రీస్తు దేవునితో సమానుడని నిర్ణయించారు. ఆ సమావేసములో వారు వ్యక్తపరచిన భావాలలో పరిశుద్ధాత్మకు దైవిక అధికార సమానత్వము తెలుపలేదు. (ఆ సిద్ధాంతం తరువాత వెలుగులోనికి వచ్చింది) ఏది ఏమైనప్పటికి త్రిత్వము యొక్క పునాదికి ఈ సమావేశం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది.

ఈ యొక్క నేస్తేయిమా (Nicaea) సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఎవరైతే తిరస్కరించారో, మరియు దేవుడు, యేసు ఒకే సమానత్వం కలిగిన వారు అన్న అభిప్రాయాన్ని ఎవరైతే త్రోసిపుచ్చారో వారు కొంతకాలం అలాగే వీరికి విరుద్ధంగా కొనసాగించారు. ఏది ఏమైనప్పటికి ఈ నెసేయిమా భావాలతో ఏకీభవించిన, ఆ తరువాత వచ్చిన థియోడసియస్ (Theodosius) అను చక్రవర్తి వారందరిని తిరిగి మరొక సమావేశునకు ఆహ్వానించాడు. క్రీస్తు తరువాత 381వ సంవత్సరంలో కాన్స్టంటినోపుల నందు జరిగిన ఈ సమావేశంలో సంఘనాయకులు (Church leaders) పరిశుద్ధాత్మ కూడా, దేవుడు మరియు, క్రీస్తుతో పాటు స్థాయిని కలిగివున్నట్లు నిర్ణయించిరి. ఆరకంగా మొట్టమొదటి సారిగా ఈ త్రిత్వసిద్ధాంతము వెలుగులోనికి వచ్చింది.

అయినప్పటికి, ఈ కాన్స్టంటినోపుల సమావేశం అనంతరం, ఎంతో మంది ఆ యొక్క భావాలను, బోధనలను తిరస్కరించి, వారి యొక్క సొంత అభిప్రాయాలను వ్యక్తపరచడం కొరకు తమ జీవితాలను పూర్తిగా అర్పించారు. అథనేషియన్ (Athanasian) భావాల ప్రకారం త్రిత్వము అనునది పూర్తిగా నిర్వచించి ఈ క్రింది విధంగా నమోదు చేయబడినది.

మేము ఈ ముగ్గురుని విభజించకుండా లేక తారుమారు చేయకుండా, ఏకత్వములోని త్రిత్వమును మరియు త్రిత్వములోని ఒక దేవుని ఆరాధిస్తాము. తండ్రి అయినవాడు ఒక్కడే; కుమారుడైనవాడు మరియొకడు; పరిశుద్ధాత్మ అనువాడు మరియొకడు. తండ్రికిని, కుమారునికిని, పరిశుద్ధాత్మాకును గలదేవత్వము; వారియొక్క మహిమ గొప్పతనము కూడా సమానమేననియు, తండ్రి ఎలాగో, కుమారుడు ఎలాగో, పరిశుద్ధాత్మ కూడా ఆలాగే ఉన్నాడని నిర్వచించిరి. అనంతమైనవాడు తండ్రి, అనంతమైన వాడు కుమారుడు, అలాగే పరిశుద్ధాత్మయు అనంతమైనది. తండ్రి సృష్టింపబడినవాడు కాడు, కుమారుడు సృష్టింపబడినవాడు కాడు, పరిశుద్ధాత్మయు సృష్టింపబడినది కాదు. తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ కూడా నిత్యము అయినవారు. ఇక్కడ నిత్యము ఉండునటువంటి వేరు వేరు జీవాలు కాదు కానీ, నిత్యము ఉండు నటువంటిది ఒక్కటే. కనుక సృష్టింపబడనివి, అణతమైనవి మూడు కాదు కానీ, సృష్టింపబడనిది అనంతమైనదియు ఒక్కటే. ఆ ప్రకారంగా తండ్రీ ఆధ్యంతములేని సర్వశక్తివంతుడు, కుమారుడు సర్వశక్తిమంతుడు, మరియు పరిశుద్ధాత్మ కూడా సర్వశక్తివంతమైనది. అయితే ఇక్కడ మూడు సర్వశక్తి కలిగిన వ్యక్తులు కాదు కానీ సర్వశక్తి కలిగినటువంటి వ్యక్తి ఒక్కటే. అయినప్పటికిని ఈ ముగ్గురు నిత్యమైన వారైయుండియు ఒక్క వ్యక్తిగా భావింపబడిరి. అలాగే, వీరు ముగ్గురుగా సృష్టింపబడలేదు. గాని ఒక్కరే. అలాగే తండ్రి, కుమార, పరిశుద్ధాత్మయు తమకైతామే దేవుళ్లుగా భావింపబడిరి. అలాగైనను వారు ముగ్గురు దేవుళ్లు కాక ఒకే దేవుడు గాను భావింపబడిరి. ఆలాగే ఈ ముగ్గురు ప్రభువులుగా ఉండినట్లు వర్ణించిరి. క్రైస్తవ సత్యము చెప్పిన విధంగా వీరు ప్రత్యేక వ్యక్తులుగా భావించబడకూడదని, అనగా ముగ్గరు దేవుళ్లుగాను, ముగ్గరు ప్రభువులుగాను భావించకూడదని కెథోలిక మతము నిషేధించెను. మరియు తండ్రి ఎవ్వరివలన సృష్టింపబడలేదు, పుట్టింపబడలేదు. మరియు పరిశుద్ధాత్మ కూడా తండ్రి కుమారుల వలన సృష్టింపబడక తనకైతానె ఉనికి కలదైయున్నది. కాబట్టి తండ్రి ఒక్కడే ముగ్గరు కాదు, కుమారుడు ఒక్కడే ముగ్గరు కాదు పరిశుద్ధాత్మ ఒక్టే మూడు కాదు. ఈ త్రిత్వములో అధిపతి అనికానీ, లేక ఒకరి తరువాత ఒకరు అను శ్రేణికాని, ఒకరి కంటే ఒకరు ఎక్కువ లెక తక్కువ అనికాని లేదు అయితే ఒకరితో ఒకరు నిత్యము ఉంటూ, ఒకరితో ఒకరు పరిపూర్ణ సమానత్వం కలిగినటువంటి వారు. అందువలన పైన తెలిపిన అంతటిని బట్టి, ఐక్యతలోని త్రిత్వం మరియు త్రిత్వంలోని ఐక్యత రెండు పూజింపతగినవి. కనుక ఎవరైతే రక్షింపబడతారో వారు త్రిత్వమునకు సంబంధించి పై విధంగా ఆలోచించనీ

క్రీ.శ. 150 కాలంనాటి అపొస్తలుల విశ్వాసానికినీ క్రీ.శ. 381లో జరిగిన కాన్స్టాంటినోపుల్ సత్య తదుపరి వ్రాసిన అతనేసియన్ విశ్వాసాన్నికిన్ని పోల్చితే వీటిమధ్య బేధము ఆలోచింపజేస్తుంది.

## అపొస్తలుల విశ్వాసము

**Faith of Apostles**

నేను సర్వశక్తిమంతుడైన దేవుని యందు మరియు ఆయన ఏకైక కుమారుడు ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వసించుచున్నాను. పరిశుద్ధాత్మ శక్తిచేత, కన్యయైన మరియ

గర్భమందు జన్మించి, పొంతి పిలాతు చేత సిలువవేయబడి, మరణించి, పాతిపెట్టబడి మూడవ దినమున మరణ పునరుత్థానుడై పరలోకమునకు ఆరోహణుడై దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడై క్రీస్తు యందును, మరియు పరిశుద్ధాత్మ యందును, పరిశుద్ధ సంఘమందును, రక్తమాంసముల (శరీర) పునరుత్థానమందును మరియు నిత్యజీవము నందును విశ్వాసము కలిగియున్నాను. మృతులకును, సజీవులకును తీర్పు జేయుటకు తండ్రి యొద్దనుండి వచ్చునని కూడా నమ్ముచున్నాము.

| | |
|---|---|
| అపొస్తలుల విశ్వాసము | అథనేషియస్ విశ్వాసము |
| సర్వశక్తిమంతుడైన దేవుడు | తండ్రియైన దేవుడు |
| యేసు క్రీస్తు దేవుని ఏకైక కుమారుడు | కుమారుడైన దేవుడు |
| పరిశుద్ధాత్మ శక్తిచేత జన్మించాడు | పరిశుద్ధాత్మ దేవుడు |

## ఈ మధ్యకాలంలోని త్రిత్వము యొక్క చరిత్ర

**More recent History of the Trinity**

క్రైస్తవ్యం యొక్క చరిత్రను చూసినట్లైతే ఎక్కువ భాగము, ఈ త్రిత్వసిద్ధాంతము త్రోసిపుచ్చిన వారికి మరణ శిక్ష విధింపబడింది. ఉదాహరణకు 1648వ సంవత్సరంలో బ్రిటిష్ పార్లమెంటు (British Parliament) త్రిత్వ సిద్ధాంతముయొక్క బోధనలను ఎవరెతై నిరాకరిస్తారో వారికి తప్పక మరణ శిక్షను విధించవలెనని ఒక శాసనము జారీచేసింది. ఈ ప్రభుత్వ శాసనము లేక ఆజ్ఞ 1813 వరకు కొనసాగి ఆ తరువాత బ్రిటిషు న్యాయశాస్త్రము నుండి తొలగించబడినది.

ఈ మధ్యకాలంలో ఎంతో మంది త్రిత్వసిద్ధాంతపు బోధనలను తిరస్కరించి అది కేవలము బైబిలు నుంచి కాకుండా మనుష్యుల నుంచి కల్పింపబడినదని చెప్పు తాను ప్రాణాలను అర్పించారు. బైబిలు యొక్క సత్యాన్ని ఎంతో బలంగా విశ్వసిస్తూ, క్రీస్తు తరువాత అతి కొద్ది కాలంలో కల్పింపబడిన తప్పుడు సిద్ధాంతాలను ఎంత మాత్రమును సమ్మతింపక మరణించడానికి కూడా సిద్ధపడినారు.

## ఇది ఎలా జరిగింది?

**How did this happen?**

అన్యమత సిద్ధాంతాలు కలిగివున్న రోమా మీద క్రైస్తవ సిద్ధాంతాలు ఎంతో బలోపేతం చేశాయి. ఆ సమయంలో ఎన్నో అన్యమత బోధనలు క్రైస్తవ్యంలోనికి చేర్చబడ్డాయి. అందువలన మొదటి శతాబ్దంలోని స్వచ్ఛమైన క్రైస్తవ విశ్వాసము – అన్య సిద్ధాంతములతో కలిసి చెరుపబడినది. ఎంతో మంది క్రైస్తవులుగా మార్పు చెందినను వారు ఇంకనూ అన్యమత సిద్ధాంతాలను ఆచరణ లోపెట్టడం, వాటి మీద ఇంకనూ నమ్మకము కలిగి ఉన్నారు. ఈ అన్యమత క్రొత్త విశ్వాసాన్ని ఎవరెతై సమ్మతించారో వారితో సంఘ రాజీపడింది. అంతేకాకుండా ఎన్నో అన్యమత బోధనలు మరియు భావాలు క్రైస్తవ్యంతో కలిపివేయడానికి వారిచేత అనుమతిని పొందింది. ఆనాటి క్రైస్తవ ఆలోచనలోనికి అన్యాచార సంబంధమైన ఆలోచన బైబిలుకు పేరుగా ప్రవేశించినది త్రిత్వమొక్కటే.

## ఈ విధంగా జరగడానికి దేవుడు ఎలా అనుమతించాడు?

**How could God allow this to happen?**

ఎంతో మంది క్రైస్తవులకు, ఆలోచనకు అందనటువంటి ఇలాంటి దానిని దేవుడు ఎలా అనుమతించాడు అన్న సందేశహం కలిగినది. అయితే దేవుడు ఎంత మాత్రము కూడా అనుమతించలేదు. దేవుని ప్రజలైన ఇశ్రాయేలీయులు పదే పదే అన్యమత ఆచారాలతో అనేకసార్లు తప్పు బోధలను అలవాటుచేసుకొని విగ్రహారాధికులైన విషయము ఇశ్రాయేలీయులవలే తప్పిపోగలరు గదా.

దేవుడు ఈ తప్పుడు సిద్ధాంతాలు ప్రబలడానికి అనుమతించడమే కాకుండా, ఇంకనూ సంగముల (Churches) యొక్క అసత్య బోధనలను గురించి మనకు హెచ్చరిక చేస్తూవున్నాడు: మీరు త్వరపడి చంచలమనస్కులు కాకుండవలెననియు, బెదరకుండవలెననియు, మన ప్రభూవైన యేసు క్రీస్తు రాకడనుబట్టియు, మనము ఆయనయొద్ద కూడుకొనుటను బట్టియు, మిమ్మును వేడుకొనుచున్నాము. మొదట భ్రష్టత్వము సంభవించి నాశన పాత్రుడగు పాప పురుషుడు బయలు పడితేనే గాని ఆ దినము

రాదు. (2థెస్స. 2:3).

నేను వెళ్లిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్లు మీలో ప్రవేశించునని నాకు తెలియును, వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమవెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు. (అపో.కా. 20:29-30).

ఎందుకనగా జనులు హితబోధను సహింపక, దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగుచేసికొని, సత్యమునకు చెవినియ్యక కల్పనా కథలవైపునకు తిరుగుకాలము వచ్చును. (2తిమోతి 4:3-4) మరియు అబద్ధ ప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలెనే మీలోను అబద్ధ బోధకులుందురు; వీరు తమ్మును కనిన ప్రభువును కూడా విసర్జించుచు తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగజేసుకొనుచు, నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు. (2పేతురు 2:1).

ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలువెళ్ళియున్నారు ...ఇదివరకే అది లోకములో ఉన్నది (1యోహాను 4:1-3).

పై వచనాలన్నియు వ్రాయబడిన 2000 సంవత్సరాల తరువాత కూడా మనకు, క్రైస్తవ చరిత్రలోనికి వెళ్లి, క్రైస్తవ సిద్ధాంతాలలో జరిగిన మార్పులు అన్నిటిని పరిశీలించి సత్యమును గ్రహించడానికి గొప్ప యథసాధకమైన సమయం ఇప్పుడే అని నమ్ముచున్నట్లైతే, క్రైస్తవ సిద్ధాంతాల్లో జరిగిన మార్పులను సమర్థవంతంగా గుర్తించి, అలాంటి తప్పుడు బోధనలను తిరస్కరించి, తిరిగి మనము సత్యసంబంధమైన క్రైస్తవ సిద్ధాంతాన్ని చేపట్టవలసివున్నది. బైబిలు గ్రంథాన్ని ఎంతో శ్రద్ధగా సునిశిత పరిశీలనా దృష్టితో చదవడమొక్కటే మార్గమని తప్పక గ్రహించాలి. మనయొక్క సొంత భావాలకు అనుకూలంగా ఉన్న వేరు, వేరు వచనాలను అప్పడప్పుడు చూస్తు మరిచిపోకుండా ఎంతో శ్రద్ధగా బైబిలు గ్రంథమంతటిని జాగ్రత్తగా పరిశీలించాలి.

ఈ యొక్క త్రిత్వ సిద్ధాంతమందు ఎంతో నిజాయితీతో కూడిన గట్టి విశ్వాసము కలిగివున్న క్రైస్తవులు చాలామంది. ఈ సిద్ధాంతం బైబిలు నుంచి కాకుండా, బయట సృష్టింపబడి, బయటి ప్రబావాల చేత రూపుదాల్చినది అని తెలియక ఎంతో అజాగ్రత్తగా జీవిస్తూవున్నారు. వారి నమ్మకములకు ఆధారాలుగా అక్కడక్కడా వారి నమ్మకాలకు బలాన్ని చేకూర్చే వచనాలను చూపిస్తూ అవి ఏ సందర్భంలో వ్రాయబడివున్నవో గమనించక అవసరత తర్కవాదాలు చేస్తూవుంటారు. ఇక్కడ ఒక ఉదహరణను చూపిస్తున్నారు.

## నేనును నా తండ్రియును ఏకమైవున్నా

**I and my Father are One**

నేనును నా తండ్రియును ఏకమైయున్నాము (యోహాను 10:30).

ఒంటరిగానున్న ఈ వచనాన్ని అదేరీతిగా మనం చదివినట్లైతే, పరిశుద్ధాత్మ గురించిన ప్రస్తావన ఇక్కడ లేకున్నను, త్రిత్వ సిద్ధాంతాన్ని యోహాను బలపరుస్తున్నాడు, అనే ఆలోచనను మనం మన్నించవలసివస్తుంది. త్రిత్వము యొక్క బోధనను బలపరచే పదం ఈ వచనాంలో ఉన్న ఏకము అనునదే. బైబిలు భాషప్రకారం ఇద్దరూ కలసి ఒకే వ్యక్తి అని కాదు కానీ ఒకరి భావాలతో ఇంకొకరు ఏకీభవించడం అని మాత్రమే. తండ్రీ, నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున వారును మనయందు ఏకమైయుండవలెనని వారికొరకు మాత్రము నేను ప్రార్థించుటలేదు; వారి వాక్యము వలన నాయందు విశ్వాసముంచువారందరును ఏకమైయుండవలెనని వారి కొరకును ప్రార్థించుచున్నాను. (యోహాను 17:21).

ఈ సందర్భాన్ని బట్టి ఈ అధ్యాయం చదివినట్లైతే యేసు తాను దేవుడనని ఎక్కడా కూడా చెప్పలేదు. 10:30 వచనానికి ముందు వచనంలో యేసు తాను దేవునితో ఎంతమాత్రము సమానము కాదని ఎంతో స్పష్టంగా తెలియజెప్పాడు.

వాటిని నాకిచ్చిన నా తండ్రి అందరికంటే గొప్పవాడు గనుక నా తండ్రి చేతిలోనుండి యెవడును వాటిని అపహరింపలేడు; (యోహాను 10:28).

ఎవరైతే యేసును దూషించారో ఆ యూదులు యేసును చంపవలెనని అవకాశం కోస ఎదురుచూస్తూవుండేవారు. ఆయన దేవదూషణ చేస్తున్నాడని తనను దేవునితో సమానమైన వాడుగా చెప్పకుంటున్నాడని వారు ఆయన మీద నేరము మోపి, ఆయనను చంపబోయారు:

అందుకు యూదులు – నీవు మనుష్యుడవై యుండి దేవుడనని చెప్పుకొనుచున్నావు గనుక దేవదూషణ చేసినందుకే నిన్ను రాళ్లతో కొట్టుదుము గాని మంచి క్రియచేసినందుకు కాదని ఆయనతో చెప్పిరి. (యోహాను 10:33).

పైన తెలిపినదే వారు ఆయనయందు కనిపెట్టిన నేరము. అయితే యేసు దేవదూషణ చెయ్యలేదు, మరియు ఆయన దేవుడనని చెప్పుకొనలేదు. కానీ తరువాత వచనంలో వారి యొక్క ఆలోచనను ఈ విధంగా సరిచేస్తున్నాడు (యోహాను 10:34-38). అందుకు యేసు మీరు దైవములని నేనంటినని మీ ధర్మశాస్త్రములో వ్రాయబడయుండలేదా? లేఖనము నిరర్థకము కానేరదు గదా; దేవుని వాక్యమెవరికి వచ్చెనో వారే దైవములని చెప్పిన యెడల – నేను దేవుని కుమారుడనని చెప్పినందుకు తండ్రి ప్రతిష్ఠచేసి ఈ లోకములోనికి పంపిన వానితో – నీవు దేవదూషణ చేయుచున్నావని చెప్పుదురా? నేను నా తండ్రి క్రియలు చేయనియెడల నన్ను నమ్మకుడి. చేసిన యెడల నన్ను నమ్మకున్నను తండ్రి నాయందును నేను తండ్రియందును ఉన్నామని మీరు గ్రహించి తెలిసికొనునట్లు ఆ క్రియలను నమ్ముడని వారితో చెప్పెను (యోహాను 10:34-38).

ఎప్పుడైతే యేసు: మీరు దైవములని నేనంటినని మీ ధర్మశాస్త్రంలో వ్రాయబడివుండలేదా అని చెప్పాడో అది 82వ కీర్తనను ఆధారంగా తీసుకొని చెప్పియున్నాడు. ఆ కీర్తనఎందు, పరలోక సంబంధంగా ఎన్నుకోబడిన ఇశ్రాయేలీయుల, యాజకులు, మరియు పెద్దలకు దేవుళ్లు అను బిరుదు ఇవ్వబడింది. ఎందుకనగా వారు దేవుని పక్షముగాను మరియు దేవుని నామము ద్వారాను మాట్లాడియున్నారు. అందుకనే యేసు, పాత నిబంధనలోని మనుష్యులు దైవములని పిలువబడినప్పుడు, నేను దేవుని కుమారుడనని చెప్పినందుకు కోపగించెదరా? అని చెప్పియున్నాడు కనుక పైవచన సంధర్భాన్ని బట్టి చూడగా, పైఅధ్యాయము, మరియు యోహాను సువార్త యోహాను వ్రాతలన్నియు చూడగా, యేసు చెప్పుచున్నది, ఆయన దేవుని మనస్సుతో లేక దేవుని సంకల్పచిత్తమైన భావాలతో ఏకమైనట్టుగా చాలా స్పష్టంగా అర్థమౌతుంది: తండ్రి నన్ను ఏలాగున ఎరుగునో నేను తండ్రిని ఆలాగు ఎరుగుదును... (యోహాను 10:15).

ఆ ప్రకారంగా యేసు తండ్రితో ఏకమైయున్నాడు. మనము కూడా యేసు మరియు తండ్రితో కూడా ఏకమైయున్నాము.

## ఆదియందు వాక్యముండెను
## In the Beginning was the Word

యోహాను సువార్త మొదటి అధ్యాయములో ఈ క్రింది వచనాలను చదువగలము: ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉమడెను, వాక్యము దేవుడైయుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు (యోహాను 1:1-3).

బైబిలు వాక్యములలో ఒకదానినొకటి వ్యతిరేకించే వాక్యము ఒకటైనను లేదు. ఎందుకంటె పైవాక్యము ఏ మాత్రము త్రోసిపుచ్చడానికి వీలు లేనటువంటి ఎంతో కష్టమైనది. ఏది ఏమైనప్పటికి పైవాక్యాన్ని మామూలుగా అర్థం చేసుకుంటే ఈ క్రింది విధంగా వుంటుంది. సృష్టి ఆరంభమందు క్రీస్తు ఉండెను, మరియు క్రీస్తు దేవునితో కూడా ఉండెను, క్రీస్తు దేవుడైఉండెను, ఆరంభమందు ఆయన దేవుని యొద్ద ఉండెను. కలిగిన సమస్తము ఆయనద్వారానే కలిగెను (యోహాను 1:1-3 సారాంశము)

పైన ఉదహరించిన సారాంశము గ్రంథములో తర్జుమా చేయబడినది కాదు. కొంత మంది ప్రజల నమ్మకాలను పరిగణలోనికి తీసుకొని నిర్వచించినది మాత్రమే. అయితే యోహాను 1:1వ వచనాన్ని చదివే అందరికీ కాకున్నకొందరి నమ్మకాలకైనా ప్రతిరూపమైయున్నది.

పైసారాంశమును చదివితే కనీసం ప్రశ్నించదగిన విషయాలు ఏడు ఉన్నవి: యోహాను సువార్త యొక్క విషయ పీఠిక (Preface) పద్యరూపంలో ఉన్నది (యోహాను 1:1-18) ప్రారంభవచనాలు అర్థమును వివరించడానికి, ఇది పద్య రూపంలో వ్రాయబడియున్నదను విషయం గుర్తించుకోవలసిన అవసరం ఉంది.

1. ఆదియందు ఇక్కడ యోహాను ఒక మార్గంలో ఆదికాండము 1:1లో వున్న ఆదియందు అనుదానికి సంబంధం కలిగి చెప్పివుండవచ్చు. అయితే 1యోహాను 1:1 (పత్రిక)తో పోల్చిచూస్తే అక్కడ ఉన్న ఆదియందు అనునటువంటిది భూమి యొక్క సృ

ష్టి  ఆరంభమునుగూర్చి కాదు కానీ, అపోస్తలుల సాక్షార్థమైన సువార్త యొక్క ప్రారంభమును గూర్చినదియైవున్నది. (ఈ పత్రికలో ఉపయోగించిన ఆదియందు అనువాక్యమే సువార్తలో ఉపయోగించిన ఆదియందు అను వాక్యమే వుండవచ్చు). ఆదియందు అను గ్రీకు పదాలతో పోల్చి చూడండి; మార్కు 1:1; లూకా 1:2; యోహాను 6:64; 8:25; 15:27; 16:4; 1యోహాను 1:1; 2:7,13,24; 3:11; 2యోహాను 5,6). ఇక్కడ యోహాను ఆదికాండమందున్న 1:1 ఆదియందు అనుదానికి మరీ ముఖ్యంగా ఆయన సొంత సువార్తలోని క్రొత్త ఆదియందు అను వాటికి మధ్య పోలిక చూపిస్తున్నాడు. అంతే కాకుండ ఇక్కడ ఎంతో విలువగల విషయం ఏంటంటే ఈ ఆదియందు అన్న పదం క్రీస్తుకు బిరుదును లేక పేరుకు సాదృశ్యంగా చెప్పబడి ఉంది. (కొలస్సీ 1:18; రపకటన 3:14; 21:6; 22:13).

2. ... వాక్యము ఉండెను. యోహాను యొక్క ఈ వాక్యము అనునది ఎంతో స్పష్టంగా, ఒక మార్గంలో క్రీస్తుకు సంబంధించినదిగా చెప్పబడింది. అయితే వాక్యము అనునది క్రీస్తుకు ఇంకొక పేరు కాదు. యోహాను ఆదియందు యేసు క్రీస్తువుండెను అను అర్థం వచ్చేలా చెప్పదలుచు కుంటే, అదే విధంగా వ్రాసేవాడు.  అంతే కాకుండా ఈ వాక్యము అనునది ఎన్నోసార్లు ఒక భావాన్ని తెలిపే విధంగా ఉపయోగించబడింది. (4వచనంలో) జీవము అని మరియు (7-9వ వచనంలో) వెలుగు అని చెప్పడం యోహాను యొక్క ఉద్దేశ్యంలో భాగములైయున్నవి. ఈ వాక్యము, జీవము, వెలుగు అను వాటిలో ఏదీ నజరేయుడైన యేసుకు మారు పేరు కాదు.

3. ... మరియు వాక్యము దేవుని యొద్ద వుండెను. యేసు = దేవుడు, అనగా ఇద్దరూ ఒక్కటే అను అర్థంవచ్చేలా చదివే వారికి, బైబిలు అసలైన భాషగురించిన జ్ఞానం ఏమాత్రం లేకపోయినను పైన చెప్పిన విషయం ఎంత మాత్రము సరియైనది కాదని చెప్పవచ్చు ఎందుకంటే వాక్యము అనునది యేసు అయినట్లైతే ఆయన భౌతికంగా దేవునితో వుమడలేడు (దేవుని కుడిపార్శ్వమున కావచ్చు?) అదే సమయంలో దేవుడైయుండలేడు.

4. ... మరియు వాక్యము దేవుడైవుండెను. ఇది మాత్రమే పదములను ఎన్నికచేసికొని సాధ్యమైనంతగా తర్జుమాచేయబడలేదు. అయితే ఒకదాని తరువాత మరొకటి కలిపి చేసినటువంటిదై ఉన్నది. మరియు దేవుడు ఏమైయుండెను, వాక్యము ఏమైయుండెను వాక్యము దైవసంబంధమైనది ఈ రకంగా ఒకదానితో యొకటి ఎనైనా కలపవచ్చును. అయితే మనము ఒక్కసారి యేసు ఈ వాక్యము అను దాని యొక్క అర్థం ఏంచెప్పాడో గుర్తుచేసుకుంటే యోహాను 10:34-35లో (ఇంతకు ముందు సూచించినది) దేవుళ్లు అని చెప్పియున్నాడు. అంతె కాని ఇది చాలా మంది భావిస్తున్నట్లుగా, త్రిత్వమును గురించిన సందేశం ఎంత మాత్రము కాదు.

5. ఆయన... ఇది అని ఉపయోగించకండి ఆయన అని ఉపయోగించడం, కేవలం తర్జుమా దారులు ఎన్నుకొనిన పదము మాత్రమే, అంతే కాని అక్కడ ఆయన అను పదం యోహాను చేత వ్రాయబడినది కాదు. ఇక్కడ ఉపయోగించిన సర్వనామము (ఆయన) ఇతర సందర్భములలో పదమును ఉపయోగించిన ఇది అను దానికి ఏ మాత్రము తేడాలేదు. ఆయన అని ఉపయోగించిన ప్రతిసారి కూడా కేవలం వాక్యము అను దానికి వాడిన సర్వనామము మాత్రమే అసలైన గ్రంథమందు ఆయన అని వాడబడలేదు కాని, గ్రంథమును తర్జుమా చేసినటువంటి వారు ఈ వాక్యము అనుదానికి సర్వనామమైన ఆయన అను పదమును వాడియున్నారు. అంతే కాని ఇది కూడా యోహాను చేత వ్రాయబడిన పదం కాదు.

6. ... ఆదియందు దేవుని యొద్ద యుండెను: దేవుని యొద్ద అనునది వివిద సందర్భములో యోహాను మరీ మరీ ఉపయోగించిన పదమైయున్నది. ఆయన మరీ, మరీ చెప్పడంలోని ఉద్దేశ్యం వాక్యము అనునది ఏదో... దేవుని యొద్ద ఉన్నటువమటిది. అయితే దేవుని యొద్దనుండి తరచుగా దేవునిచేత చూడబడినటువంటిదైయున్నది. యోహాను వాక్యము అనునది దేవునికి సాదృశ్యం కాదు అని చెప్పడానికి పదాలను ఎంతో జాగ్రత్తగా వాడియున్నాడు. ఎంతో ప్రాముఖ్యమైన కాల సమయమునుగూర్చి తిరిగి 1:2లో చెప్పచు ఉన్నాడు; వాక్యము దేవుని యొద్ద ఎప్పుడు ఉండెను? ఆదియందు కనుక మార్కు 1:1లోని ఆదియందు; ఆదికాండములోని ఆదియందు ఎంతమాత్రము కూడా ఒక్కటి కాదు.

7. కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు పైవాక్యము ఈ సమధర్భాన్ని ఒక స్థితికి తీసుకొనివచ్చే పరిష్కారమార్గమైయున్నది. దీనితో పోల్చిచూడగా

యోహాను వ్రాతలనుబట్టి మనం గ్రహించగలం. కలిగియున్నవన్నియు ఇక్కడ యోహాను ఆదికాండములోని జంతువులు, మొక్కలకు సంబంధించి చెప్పడం లేదు. ఇక్కడ యోహాను ఆయన వ్రాతలన్నిటి యుందంతట కూడా నూతన సృష్టిగురించి తెలుపుతున్నాడు. అది పాతనిబంధనలోని సృష్టికి, క్రొత్త నిబంధన సృష్టికి ఎంతో తేడావున్నది. ఇదే రకమైనటువంటి భాషను పౌలు కొలస్సీయులకు వ్రాసిన పత్రికలో ఉపయోగించియున్నాడు. కొలస్సీ 1:16 మరియు ఎఫెస్సీ 3:9, పౌలు ఉపయోగించిన సంధర్భములన్నిటి పోల్చి చూసినట్లైతే (కొలస్సీ 15:18, 3:9-10తో ఎఫెస్సీ 2:10; 3:10 4:24ను పోల్చుము) పౌలు ఉదహరించిన సృష్టి అన్నది క్రీస్తు చేత కలగునటువంటిదెయున్నది. క్రొత్త సృష్టి అనునది, క్రొత్తగా జన్మించెడి స్త్రీ, పురుషులతో కలిసివుండెడిది కాదు (2కొరింథీ 5:17; గలతీ 6:15; యాకోబు 1:18; ప్రకటన 3:14 పోల్చి చూడుము).

## లోగోస్ (వాక్యము)

**Logos**

యోహాను సువార్త 1:1-3 వచనాలకు ఎక్కువ విలువ నిచ్చెడు లేక ముఖ్య ఆధారము ...వాక్యము ఉండెను అను దాని సారాంశమునందు వివరించబడియున్నది. గ్రీకు పదమైన లోగోస్ అనునది (యోహాను సువార్త 1వ అధ్యాయమందు వాక్యము అని తర్జుమాచేయబడియున్నది) ఎంత మాత్రముకూడా యేసు అనికానీ లేక ఆయనకు అర్థం వచ్చేలా కాని వ్రాయబడలేదు.

బైబిలు గ్రంథమందు అనేక చోట్ల లోగోస్ అను పదము వివిధ సందర్భములలో వేరు వేరు అర్థములను ఇచ్చువిధంగా వాడబడినది.

ఉదా: ఒక కారణాన్ని విశదీకరించు, భావాలను అంఖీద్జజేయు, కారణము, సంతోషకరమైనవార్త, ఫలితము నిచ్చునది, సిద్ధాంతము, బోధించు... మొదలగునవి.

లోగోస్ - అనగా జీవముగల శబ్దమునకు ఒక వాగ్రూపమిచ్చునది. లేక కొన్ని విశాలమైన భావాలకు నిలయమైనది.

(Enhanced Strong's Lexicon, Oak Harbor WA, 1995)

అదే విధంగా స్ట్రాంగ్ యొక్క గ్రీకు డిక్షనరీ (Strong's Greek Dictionary) నందు ఈ విధంగా చదవగలం. షుమారుగా క్రీస్తుకు పూర్వం 600 సంవత్సరాల క్రితం గ్రీకు తత్వవేత్త అయిన హెరాక్లిటస్ (Heraclitus) అనునతను ఈ లోగోస (Logos) అను మాటను మొట్టమొదటిగా ఉపయోగించియున్నాడు. పరలోక సంబంధమైన నీతి లేనటువంటి విశ్వాసమును మార్చడానికి అధికారపూర్వకమైన ఆదేశము నిచ్చు వాక్యము. ఇతను ఉపయోగించిన వాక్యము అనునది యోహాను 1వ అధ్యాయములోని వాక్యము ఒకే పోలికలో ఉన్నవి. (Enhanced Strong's Lexicon, Oak Harbor, WA, 1995)

లోగోస్ అను పదము, మనస్సులోని (పరలోకసంబంధమైన) ఆలోచనను లేక భావమును, బయటికి బహిర్గత పరిచే వాక్యము, లేక సందేశము అయివున్నది. ఆదియందు దేవుడు ఈ రకమైన భావన, లేక ఆలోచన మనస్సునందు కలిగుండెడివాడు. ఆయన ఏకైక ఉద్దేశ్యమునకు క్రీస్తు ప్రధానకేంద్రమైయుండేవాడు. ఎప్పుడైతే క్రీస్తు పుట్టాడో ఈ వాక్యము అనునది రక్తమాంసములను ధరించుకొన్నది. (యోహాను 1:14)లో వ్రాయబడినట్లుగా యేసు శరీరధారియైనాడు. ఆ వాక్యము శరీరధారియై ఆదియందు దేవుడు తనమదిలో కలిగివున్న ఒక ఆలోచన లేక భావన లేక ఉద్దేశ్యము (లొగోస్) అనునది యేసు క్రీస్తు అను వ్యక్తిద్వారా బయలు పరచబడినది.

అలాంటప్పుడు, వాక్యము దేవుడైయుండెను అనగా నేమి? వాక్యము అనునది దేవునియొక్క అంతర్గత ఆలోచన లేక ఉద్దేశ్యము అని గుర్తుంచుకోండి సామెతల గ్రంథమందు మనం ఈ క్రింది విధంగా చదవగలము.

ఒకని హృదయములో నుండి వచ్చు మాట తన అంతర్యమును తెలియజేయును (సామెతలు 23:17).

పై వాక్యము దేవునికి కూడా వర్తిస్తుంది. దేవుడు ఏ రీతిగా ఆలోచిస్తున్నాడో ఆయన అదే రీతిగానున్నాడు. కనుక దేవునియొక్క ఆలోచనదే (లోగోస్). దేవుడైయునానడు అదే వాక్యము దేవుడైయుండెను అనుదానికి అర్థము.

ఏ మానవుడును దేవుని ఎప్పుడును చూచియుండలేదు; మనమొకని నొకడు ప్రేమించిన యెడల దేవుడు మనయందు నిలచియుండును; ఆయన ప్రేమ మనయందు సంపూర్ణమగును... యేసు దేవుని కుమారుడని యెవడు ఒప్పుకొనునో, వానిలో దేవుడు

నిలిచియున్నాడు, వాడు దేవునియందున్నాడు (1యోహాను 4:12-15).

## ముగింపు

**Conclusion**

మనము రక్షింపబడడానికి అవసరమైన పూర్తి సమాచారము లేక సందేశము దేవుని వాక్యము పొందుపరచబడిన పరిశుద్ధ గ్రంథమంతటను ఉన్నది. ఇది మాత్రమే, నమ్మదగిన సత్యమునకు ప్రధానమైన ఉత్పత్తి లేక ఊట స్థానమైయున్నది.

క్రీస్తు యేసునందుంచవలసిన విశ్వాసముద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను బాల్యమునుండి నీవెరుగుదువు. గనుక నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నది ఎవరివలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలిసికొని వాటియందు నిలకడగా ఉండుము. దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్తిగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమైయున్నది. (2తిమోతి 3:15-17).

మనము పాత మరియు క్రొత్త నిబంధనలోని అన్ని పుటములయందును ఈ విధంగా చదివియున్నాము - దేవుడు సర్వశక్తిమంతుడనియు, తండ్రి అనియు మరియు అద్వితీయుడైన సత్యదేవుడనియు; యేసు క్రీస్తు ఆయన కుమారుడనియు, పరిశుద్ధాత్మ శక్తి మరియను ఆవరించి, ఆమె గర్భమును ధరించినందవలన, ఆమె యందు యేసు జన్మించియున్నాడనియు తెలిసికొని యున్నాము.

## త్రిత్వము వలన కలిగెడు 3 పెద్ద సమస్యలు

**The 3 Big problems with the Trinity**

దేవుడు త్రిత్వమందున్నయెడల పరిశుద్ధ గ్రంథమందు ఆయన మనకెందుకు తెలియజేయలేదు? యేసు దేవునితో సరి సమానత్వం కలిగివున్నవాడైతే, నా తండ్రి నాకంటే గొప్పవాడని (యోహాను 14:28) ఎందుకు చెప్పియున్నాడు?

ఒక ప్రధానమైన సిద్ధాంతము, ప్రారంభమునుండి రాకుండా, అపొస్తలులు మరణించిన అనేక వందల సంవత్సరాల తరువాత ఎలా అమలులోనికి వస్తుంది? ఏదైన ఒక సిద్ధాంతము దేవుని గ్రంథమందు స్పష్టంగా వ్రాయబడనప్పుడు, ఆ సిద్ధాంతాలను మనమెందుకు నమ్మాలి, పైగా అసత్య బోధలగురించి దేవుడు మనకు ఎన్నో హెచ్చరికలు కూడా చేశాడు:

మేమిదివరకు చెప్పిన ప్రకారము ఇప్పుడును మరల చెప్పుచున్నాము; మీరు అంగీకరించిన సువార్త గాక మరియొకటి ఎవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవునుగాక (గలతీ 1:9).

త్రిత్వ సిద్ధాంతాన్ని తిరస్కరించవంటే, అనేకమైన సంఘములచేత వెలివేయబడడమే. ఎందుకంటే ఈ సంఘములన్నియు కూడా బైబిలు ఎంతమాత్రము బోధించని త్రిత్వ సిద్ధాంతమును ప్రధాన అంశంగా, బోధిస్తున్నాయి. ఎందుచేతనంటే 4వ శతాబ్దపు క్రైస్తవ ప్రపంచము మీద ఈ సిద్ధాంతాలు ఎంతో బలోపేతం చేశాయి. అంతే కాకుండా ఈ యొక్క సిద్ధాంతానికి విరుద్ధమైన ప్రశ్నలు వేసెడివారిని ఎంతో కఠినంగా శిక్షించెడివారు. అయితే ఈ ప్రస్తుత దినాల్లో ఆ సిద్ధాంతమును గురించి మనం ప్రశ్నించినట్లైతే ఏ రకమైన శిక్షకు గురికాము కానీ, అధికమైన ప్రజలనుంచి, ద్వేషము, కపటము, భయముతో కూడిన ఆవేశాన్ని, లేక ఉదేవగాన్ని సమాధానంగా పొందుతాము.

క్రీస్తు కాలంలో నిజమైన విశ్వాసులు ఎంతో తక్కువ సంఖ్యలో ఉండెడివారు. క్రీస్తు వారిని ఎన్నో విధాలుగా విశ్వాసంలో బలపడులాగున ప్రోత్సహించాడు. ఈ క్రింది వచనాల ద్వారా మనల్ని కూడా ప్రోత్సహించుచున్నాడు

ఇరుకు ద్వారమున ప్రవేశించుడి; నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునైయున్నది, దాని ద్వారా ప్రవేశించు వారు అనేకులు, జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచిమునైయున్నది. దాని కనుగొనువారు కొందరే. (మత్తయి 7:13-14).

కాగా పిలువబడిన వారు అనేకులు, ఏర్పరచబడిన వారు కొందరే (మత్తయి 22:14).

మనయొక్క విమోచనము కొరకు మనం తీవ్రంగా ఆలోచిస్తున్నట్లైతే సత్యదేవుని

ఆయన కుమారుడైన యేసు క్రీస్తును (యోహాను 17:3) గురించి తెలుసుకొనుట ప్రాముఖ్యమైన విషయమని గ్రహించి దేవుని పరిశుద్ధ గ్రంథాన్ని ఏకాగ్రతతో చదువుతూ సరిగ్గా అర్థం చేసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. బిరియాలో వున్న క్రైస్తవులను ఒక ఉదాహరణగా తీసుకొండి:

వారు ఆసక్తితో వాక్యమును అంగీకరించి, పౌలును, సీయోను చెప్పిన సంగతులు అలాగున్నవో లేవో అని ప్రతిదినము లేఖనములను పరిశోధించుచు వచ్చిరి అపొ.కా. 17:11).

మన మనస్సులోని ఆలోచనలను వదిలి, దేవుని వాక్యానికి వ్యతిరేకమైన భావనలు విడిచి, న్యాయబద్ధంగా, జ్ఞానయుక్తంగా, దేవుని వాక్యాన్ని మనం చదివినట్లయితే, నిజముగా దేవుడు మనకు చెప్పనది నేర్చుకొనగలము. సత్యము దాచబడిన ధనమువంటిది (మత్తయి 13:44). దానిని గొప్ప నిశ్చయముతోను, సమర్పణతోను మనము వెతకవలసియున్నాము. చివరిగా రాజైన సొలొమోను మాటలను గమనించండి.

... జ్ఞానమునకు నీ చెవియొగ్గి హృదయపూర్వకముగా వివేచనభ్యసించిన యెడల, తెలివికై మొఱ్ఱపెట్టినయెడల, వివేచనకై మనవిచేసిన యెడల వెండిని వెదకినట్లు దాని వెదకిన యెడల, దాచబడిన ధనమును వెదకినట్లు దాని వెదకినయెడల, యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట యెట్టిదో నీవు గ్రహించెదవు, దేవునిగూర్చిన విజ్ఞానము నీకు లభించును. యెహోవాయే జ్ఞానమిచ్చువాడు, తెలివియు వివేచనయు ఆయన నోటనుండి వచ్చును. (సామెతలు 2:2-6.

జేమ్స్ మరియు డెబోరా ఫ్లింట్ జేమ్స్ మరియు డెబోరా ఫ్లింట్

**ప్రశ్నలు:**
**Questions:**

1. బైబిలు గ్రంథము దేవుని గురించి ఏమని బోధిస్తుంది?
2. బైబిలు గ్రంథీథఘమఊ యేసు గురించి ఏమని బోధిస్తుంది?
3. దేవుడు మరియు యేసు, సమానమేమా?
4. యేసు జన్మింపక ముందు ఎక్కడ ఉండేవాడు?
5. దేవునికిని యేసుకును మధ్యగల, 5 తేడాలు తెల్పుము?
6. త్రిత్వముగూర్చి బైబిలు ఏమైనను సూచిస్తున్నదా?
7. త్రిత్వ సిద్ధాంతమనునది ఎక్కడనుండి ఉద్భవించినది?
8. నేనును నా తండ్రియు ఏకమైయున్నాము అను వాక్యము యొక్క అర్థమును వివరించుము?
9. యోహాను సువార్తలోని ఆదియందు అను వాక్యముయొక్క అర్థమేమి?
10. లోగోస్ (వాక్యము) యొక్క అర్థమేమి?

క్రైస్తవ బోధనలో త్రిత్వము అనునది బాగా వ్యాప్తి చెందిన వాటిలో ఒకటి. అయినప్పటికి బైబిలునందు త్రిత్వము అను పదము ఎచ్చటనైను వ్రాయబడలేదు. మరియు క్రొత్త నిబంధన వ్రాయబడిన తరువాత 300 సంవత్సరాల వరకు ఈ సిద్ధాంతము ఎంత మాత్రము వృద్ధిలోనికి రాలేదు.

కనుక దేవునిగురించి బైబిలు బోధిస్తున్న దేమిటి? దేవుడు ఒక్కడా? లేక, ముగ్గురా?

ఇతర కరపత్రములకొరకు ఈ క్రింది చిరునామాకు వ్రాయుము:
ప్రింట్‌ల్యాండ్ పబ్లిషర్స్, జి.పి.ఒ. బాక్స్ - 159, ఇండియా.

# దేవుడు ఒక్కడా లేక త్రిత్వమా?

**One God or a Trinity?**

## విషయ సూచిక


**1.** దేవుడు ఒక్కడా లేక త్రిత్వమా?

**2.** దేవునిగురించి పరిశుద్ధ గ్రంథము ఏమని బోధిస్తుంది?

**3.** యేసుని గురించి పరిశుద్ధ గ్రంథము ఏమని బోధిస్తుంది?

**4.** దేవుడు మరియు యేసు ఒక్కటేనా?

**5.** త్రిత్విము

**6.** త్రిత్వము యొక్క చరిత్ర

**7.** నేనునూ నా తండ్రియు ఏకమైయున్నాము

**8.** ఆదియందు వాక్యముండెను

**9.** ముగింపు

**10.** ప్రశ్నలు